# జారిపోయిన కల

## నండూరి శకుంతల



'ఒరేయ్ సుబ్బిగా! ఈ కారేజి తీసికెళ్ళి అబ్బాయిగారి కిచ్చిరా, పొలంలో
న్నాడు'' అంది శాంతమ్మ.

"అట్లాగే నమ్మగారు" అని గబగబ
ళ్ళాడు. మిట్టమధ్యాహ్నం. టైము ఒంటి
ంటవుతుంది.

"అబ్బాయిగారండీ. ఇదుగో కారేజీతెచ్చాను"
న్నాడు. "గట్టు మీద పెట్టరా'' అన్నాడు
రం. "సుబ్బిగా! అమ్మ ఏంచేస్తోందరా"
న్నాడు శేఖరం.

"అమ్మగారండీ ఇప్పుడే తొంగుతున్నా
ండి" అన్నాడు.

"సరేలే. ఈ కారేజి తీసికెళ్లు. ఇదుగో ఈ
లెపూలు కూడా తీసికెళ్లు అన్నాడు శేఖరం.
రం. ఆజానుబాహువు-నిండైన విగ్రహం.
ంగు సినిమాలో వుండవలసిన హీరో లక్ష
న్నీ వున్నాయి.

* * *

సుందరరామయ్యగారికి ముగ్గురు సంతానం.
డో పిల్ల కడుపున పడగానే ఆయన కన్ను
శారు. పెద్ద కొడుకు భాస్కర్. అతను
లేజిలో చదువుతున్నప్పుడు ప్రేమించి పెళ్ళి
కొన్నాడు. భాస్కరం ఒక ఫ్యాక్టరీకి
నేజరుగా పనిచేస్తున్నాడు. మొదట్లో అందరూ
వుండేవారు. కాని భాస్కర్ భార్య అత్త
తరహాకి, వారి మడి ఆచారాలు గిట్టక
తో వేరుపడి వేరే కాపురం పెట్టుకొన్నారు.

రెండో కొడుకు శేఖరం. చిన్నప్పటినుంచి ఆ భారం తనమీద వేసుకొన్నాడు. మూడో కూతురు సరోజ. ఆమె పెళ్ళికావలసి పిల్ల. గుండెలమీద కుంపటిలా భారం పెరుగుతోంది. సుందరరామయ్యగారు కొంచెం జల్సా మనిషి. ఆయన వున్న ఆస్తినంతా హారతికర్పూరంలా అవజేశాడు. చివరకు ఒక ఎకరం పొలం మిగిలింది. దానితో వాళ్ళు ముగ్గురు ఎట్లాగో రోజులు గడుపుకొస్తున్నారు.

* * *

"అమ్మాయిగారండీ లేవండి. చూడండి టైము ఎనిమిది గంటలవుతోంది. ఇంకా మీరు కాలేజికెళ్ళాలి-లేవండి" అన్నది పనిమనిషి.

"చూడు మమ్మీ! ఈ నాటీ గరల్ నన్ను నిద్ర పోనివ్వకుండా" అంది రాధిక గట్టిగా అరుస్తూ.

"అదికాదు. అమ్మాయిగారు అమ్మగారు మిమ్మల్ని లేపమన్నారు. అదుగో మీ నాన్నగారు వస్తున్నారు" అంది అక్కడ్నించి తప్పుకుంటూ. "అమ్మో. డాడీనే. మరిందాకట్నించి చెప్పేవవ్వేం" అంటూ బాత్రూంవైపు పరిగెత్తింది. ముసి ముసి నవ్వులు నవ్వుతూ పక్కలు సరిజేసింది సౌభాగ్యం (పనిమనిషి). గబ గబ పనులన్నీ చేసుకొని కాలేజికి పరిగెత్తింది. ఇది రోజూజరిగే భాగోతమే. స్వతహాగా రాధి కొంచెం బడకస్తురాలు. రాధిక తండ్రి రాజారావుగారు ప్లీడరుపని చేస్తున్నారు.

రాజారావుగారికి ఇద్దరు కూతుళ్ళు. పెద్దమ్మాయి గిరిజ. ఆమె పెళ్ళిచేసుకొని వెళ్ళిపోయింది. రెండోకూతురు రాధిక. రాధి కొంచెం మొండిది. తానేదైనా చెయ్యాలనుకుంటే పట్టుదలగా చేసి తీరుతుంది. అటువంటి స్వభావం రాధికది.

* * *

"ఏమేవ్! పెద్దమ్మాయి వచ్చిందిట ఎందుకు?" అన్నారు రాజారావుగారు భోజనం అయింతర్వాత వక్కపలుకులు నముల్తూ.

"అవును. పెద్దమ్మాయి, అల్లుడు భాస్కరం వచ్చారు. అవునుగాని పెద్దమ్మాయి ఎట్లావుందో, దాని కాపురం ఎట్లావుందో అడావిడా కనుక్కున్నారూ? ఎప్పుడూ ఆఫీసు పనే" అంది రాజారావుగారి భార్య వరలక్ష్మమ్మ.

"అది సరేలే-ఎందుకొచ్చిందిట" అన్నారు కొంచెం నెమ్మదిగా.

"ఆ. ఏముంది. జీతమంతా తన తల్లికి పూడ్చిపెడుతున్నాడుట. అదేమో ఏడుస్తూ వచ్చింది. అది సరేగాని భాస్కరం తల్లికి వంట్లో బాగుండలేదుట వాళ్ళ రెండో అబ్బాయి శేఖరం ఉత్తరం వ్రాశాట్ట రమ్మని గిరిజేమో మనల్నికూడా రమ్మంటూంది వెళ్దామా" అంది వరలక్ష్మమ్మగారు. "చూదాంలే" అన్నారు రాజారావుగారు.

"ఆ. ఎప్పుడూ చూద్దాంలే అంటమే. ఒక ముద్దూ ముచ్చట లేదు" అంది విసుక్కుంటూ.

*

"మమ్మీ! మమ్మీ! మనం ఏదో వూరు వెళుతున్నాంటకదా-డాడీ చెప్పారు" అంది రాధిక

"అవునే రాధి. భాస్కరం బావవాళ్ళ ఊరు వెళ్తున్నాం ఈ రాత్రికే. బట్టలు సర్దుకో. ఆ అన్నట్టు నువ్వు కాలేజికి సెలవు పెట్టేసెయ్" అన్నారు. "అట్లాగే మమ్మీ" అని చిన్నపిల్లలా గెంతుకుంటూ వెళ్ళిపోయింది. గొప్పవాళ్ళళ్లో ప్రయాణాలంటే మాటలా గొప్ప అట్టహాసంగా బయలుదేరుతారు. రెలు టికెట్లు ముందరే రిజర్వ్ చేసుకున్నారు. ఫస్టుక్లాస్ కంపారుమెంటు ఎక్కారు. రైలు,భగవంతుడా ఇంతమందిని ఎలా తీసికెళ్ళటం అని మొ కొన్నట్లుగా నెమ్మదిగా కదిలింది.

* * *

అప్పుడె తెల్లవారవస్తోంది. అమ్మలక్క వారి ఇళ్ళఎదుట ముగ్గులు పెడుతున్నా కాకులు గూళ్ళనువదలి ఆహారంకోసం బయ దేరాయి. ఉదయకిరణాలు ఇళ్ళమీద : రున్నాయి. ఆ పల్లెటూర్లో ఒక కారు సాం సాగిపోతూ, వెళ్ళి ఒక పెంకుటింటిముం ఆగింది. పల్లెటూరులో కారును చూసేటప్ప పిల్లలందరూ చుట్టూ మూగారు.

"రా, అన్నయ్యా" అని లోపలికి తీసికె "అమ్మా-అన్నయ్యా, వదినావాళ్ళు వచ్చా కాళ్ళు కడుక్కోటానికి నీళ్ళు తీసుకురా" ( గట్టిగా అరిచాడు శేఖరం.

"అరే! రాధికావాళ్ళు వచ్చారే" అన్నా శేఖరం ఆశ్చర్యంగా.

"ఏం, రాకూడదా"? అంది రాధిక ము మూతి వంకర్లు త్రిప్పుతూ.

"అబ్బె, రాకూడదని కాదు." మా లా పేదవారింటికి వచ్చారే అని ఆశ్చర్యం వుంది" అన్నాడు.

"ఊహూ, మీరు అలాగే ఆశ్చర్యం మునిగితేలుతూ వుండండి ఈ లోపల వే లోపలకి వెళ్తాం" అంది రాధిక శేఖరా తోసుకుంటూ.

తీరుబడిగా వున్నప్పుడు అన్నతమ్ముళ్ళిద్ద కలుసుకున్నారు.

"శేఖరం, అమ్మకి వంట్లో బాగుండలే వ్రాశావు. మరి అమ్మ బానేవుందిగా" అన్నా భాస్కరం తప్పు చేసిన వాడిలా తలొం కున్నాడు శేఖరం.

"అదిగాదన్నయ్యా, మీరు వేరే కాపు పెట్టిన తర్వాత ఇంతవరకూ ఇంటి గుమ తొక్కలేదు. అందుకనే ఒకసారి నిన్ చూడాలనిపించి అట్లా రాశాను" అన్నాడు.

ఓరినీ! ఎన్ని తెలివితేటలు అని మనసు అనుకుని అక్కడ్నుంచి వెళ్ళిపోయా భాస్కరం. ఒకసారి శేఖరం రాధికని పొ నికి తీసికెళ్ళాడు. అక్కడ కొన్ని పూల

న్నాయి. రాధిక ఆ పూలని చూస్తూ ఆ మల్లెల వాసనని అనుభవిస్తోంది. ఇంతలోకి అక్కడికి శేఖరం వచ్చాడు. రాధికమీదకి పూలుచల్లాడు. చిప్పుమని వెనక్కు తిరిగి కోపంతో చూసింది. "ప్చ్. ఆడవాళ్లు పూలని, చీరలని చూస్తే ఈ లోకంలో వుండరు" అన్నాడు శేఖరం కవ్వింపుగా. మీ మగాళ్ళుమాత్రం ఆడపిల్లలనిచూస్తే ఈ లోకంలో వుండరు" అంది రాధిక. ఇలా రోజులుహాయిగా గడచిపోతున్నాయి. గిల్లికజ్జాలాడుకోవటం, మళ్ళీ తిరిగి కలవటం వీళ్ళిద్దరికీ పరిపాటి అయింది. రాధికావాళ్ళు వెళ్ళేరోజు వచ్చింది. సామాను సర్దేసుకొని వున్నారు. భోజనాలు చేసేసి లోకాభిరామాయణంలో పడ్డారు రాజారావు దంపతులు, భాస్కరం దంపతులు. అందరూ రైలుస్టేషన్‌కి వచ్చారు రైలెక్కారు. శేఖరం, రాధిక కళ్ళతో వీడ్కోలు చెప్పుకున్నారు. వెళ్ళేటప్పుడు "శేఖరం హైదరాబాదు వచ్చినప్పుడు మా ఇంటికి కూడా రావోయ్" అన్నారు రాజారావుగారు. అట్లాగే అని తలూపేడు శేఖరం. రైలు కదిలింది.

* * *

తలుపు దబదబ చప్పుడయింది. "వస్తున్నా" అంది గిరిజ. తలుపు తీసింది. ఎదురుగా ఉన్న వ్యక్తిని చూడగానే ఆశ్చర్యపోయింది. "రావోయ్ మరిది రారా" అని లోనికి సాదరంగా ఆహ్వానించింది. నవ్వుతూ లోపలికి అడుగుపెట్టాడు శేఖరం. ఇంతలోకి భాస్కరం చేతులు తుడుచుకుంటూ బయటకి వచ్చాడు. శేఖరాన్ని చూడగానే మొదట గిరిజలాగే ఆశ్చర్య పోయాడు.

"ఎప్పుడు వచ్చావురా" అన్నాడు భాస్కరం. "ఇప్పుడే వచ్చాను" అన్నాడు. శేఖరం. సాయంత్రం అయింది. "వదినా నేను మావయ్యగారింటికి వెళ్ళొస్తాను. అని శేఖరం వెళ్ళబోయాడు.

"శేఖరం" అని పిలిచింది గిరిజ. ఏమిటా అని వెనక్కి తిరిగాడు.

గిరిజ కళ్లు సజల పూరితాలయ్యాయి. "ఏమిటి వదినా ఎందుకు ఏడవటం" అన్నాడు.

"కూర్చో శేఖరం నీకు ఒక కథ చెప్పాలి. ఇంత అర్ధాంతరంగా కథ ఏమిటా అనికదూ నువ్వు ఆలోచించేది? ఇది రాధిక కథ. ఒక సారి రాధిక వున్నట్టుండి కళ్లు తిరిగి పడిపోయింది. టెంపరేచరు చూశారు. 103 డిగ్రీలు వున్నది. దానితో అమ్మా, నాన్నా కంగారుపడిపోయారు. అప్పటినుంచి రాధి ఒకటే కలవరింతలు, ఒంటిమీద స్పృహ వుండేదికాదు. పెద్ద పెద్ద డాక్టర్లకి చూపించారు. కాని ఫలితం కనిపించలేదు. ఒకసారి వెళ్ళినప్పుడు రాధిక నన్నుపిలిచి చెప్పింది. అక్కా, నేను, శేఖరం ప్రేమించుకున్నాము. కాని నాకీ జ్వరం వచ్చింది. అతని మనసులో లేనిపోని ఆశలు నెలకొల్పాను. అక్కా నేను చనిపోతున్నాను. అతడిని వేరేపెళ్ళి చేసుకోమను. అంది రాధిక.

"కాదు. రాధీ నువ్వు చనిపోకూడదు. నువ్వు బ్రతకాలి."

"పిచ్చి అక్కా, నేను ఇంకా బ్రతుకుతాననుకున్నావా. అమ్మని, నాన్నని పిలవ్వా అంది. అమ్మని, నాన్నని చూసి చనిపోయింది." గిరిజ కథ అంతాచెప్పి శేఖరంవైపు చూసింది. అతడు పిచ్చిగా శూన్యంలోనికి చూస్తున్నాడు. రాధిక వచ్చినట్టేవచ్చి కలలాగా జారిపోయింది.

★

